DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం 27-03-2026

# మేడారంలో మరో దుర్ఘటన...!!

- గద్దెల వద్ద విరిగి పడుతున్న పిల్లర్ రాళ్లు...
- పూజారి కుమారుడికి తీవ్ర గాయాలు...
- కాలుపై పడిన పిల్లర్ రాయి.. రక్తస్రావం తీవ్రం..
- అరుస్తూ కేకలు వేసిన బాలుడు...
- అంబులెన్స్ లో వరంగల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు

5




# నేడు భద్రాచలానికి సీఎం రేవంత్ రెడ్డి

## కుటుంబ సమేతంగా హాజరు



శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం సందడిగా మారింది. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన ఈ పుణ్యక్షేత్రంలో సీతారాముల కల్యాణానికి భారీ ఏర్పాట్లు చేశారు. మిథిలా స్టేడియంలో ఉదయం 10:30 గంటలకు ఈ మహోత్సవం ప్రారంభం కానుంది. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించనున్నారు. రామాలయం అభివృద్ధి కోసం ₹351 కోట్ల పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఆలయాన్ని మరింత ఆధునీకరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.<ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి లక్ష మందికి పైగా భక్తులు తరలివస్తున్నారు.

భద్రాచలం,మార్చి 26,(డిడి9 వార్త)

2





- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణ
- మిథిలా స్టేడియంలో ఉదయం 10:30కి మహోత్సవం
- సీతారాముల కల్యాణానికి భారీ ఏర్పాట్లు
- వేదమంత్రాల నడుమ అంగరంగ వైభవంగా కల్యాణం
- ₹351 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- రామాలయం ఆధునీకరణ దిశగా కీలక అడుగు
- లక్ష మందికి పైగా భక్తుల రాక
- ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భారీగా తరలివస్తున్న జనాలు
- 3 లక్షల లడ్డూ ప్రసాదం సిద్ధం
- 5 లక్షల తలంబ్రాల ప్యాకెట్లు రెడీ
- ప్రసాదం కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు
- త్వరిత దర్శనానికి ప్రత్యేక చర్యలు
- మిథిలా స్టేడియం 20 సెక్టార్లుగా విభజన
- టికెట్ల ద్వారా భక్తుల నియంత్రణ

# సీతారాముల కళ్యాణం చూతము రారండి!



- జగదభిరాముని కళ్యాణం
- మూడు తాళిబొట్లు,
- అభిజిత్ లగ్నం అంటే?
- పుట్టినరోజునే కళ్యాణం
- ఎర్ర తలంబ్రాలువెనుక ఉన్న ఆధ్యాత్మిక రహస్యాలు ఏమిటి?

2



త్రేతాయుగంలో విళంబి నామ సంవత్సరం, చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్నంలో కౌసల్య దేవికి శ్రీరాముడు జన్మించాడు. త్రేతాయుగంలో విళంబి నామ సంవత్సరం, చైత్ర శుద్ధ నవమి, పునర్వసు నక్షత్రం అభిజిత్ లగ్నంలో కౌసల్య దేవికి శ్రీరాముడు జన్మించాడు. రాముడు జన్మించిన చైత్రశుద్ధ నవమి తిథి శ్రీరామనవమిగా పిలువబడుతుంది. భద్రాద్రిలో జరిగే సీతారాముల కళ్యాణం ఎవరు వీక్షిస్తారో.. వారికి అశ్వమేధయాగ ఫలం సిద్ధిస్తుందని బ్రహ్మ పురాణం చెబుతుంది. నేడు జగదభిరాముని కళ్యాణానికి దక్షిణ అయోధ్య భద్రాద్రి సర్వాంగ సుందరంగా ముస్తాబయింది.

భద్రాచలం మార్చి 26 డిడి9 వార్త



బంగారు కిరీటం | పచ్చల పతకం | కలికితురాయి | సీతపల్లకి | చింతాకు పతకం | వజ్రాల హారం | సీతమ్మ మంగళసూత్రం

# సీతారాముల కళ్యాణం చూతము రారండి!

భద్రాచలం మార్చి 26 డిడి9 వార్త

**రామయ్య పుట్టినరోజే కళ్యాణం..**

ఏ దేవుని అవతారం ఏ రోజు జరిగిందో.. అదే రోజు ఆ దేవుని కళ్యాణం నిర్వహించాలని పాంచారాత్ర ఆగమం చెబుతుంది. ఈ ఆగమ వచనాన్ని అనుసరించి భద్రాద్రిలో రామయ్య జన్మించిన రోజే కళ్యాణం నిర్వహించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ ఆచారానికి భక్త రామదాసు శ్రీకారం చుట్టగా, భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఏ రోజు అయితే కళ్యాణం నిర్వహిస్తారో.. ప్రపంచ వ్యాప్తంగా అన్ని ఆలయాలలో సీతారాముల కళ్యాణం అదేరోజు నిర్వహిస్తారు. భద్రాద్రిలో శుక్రవారం జరిగే కళ్యాణంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొని స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్నారు. అలాగే శనివారం నిర్వహించనున్న రామయ్య మహా పట్టాభిషేకం కార్యక్రమానికి గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా హాజరై పట్టు వస్త్రాలు సమర్పిస్తారు. ప్రముఖుల పర్యటన పురస్కరించుకుని 2 వేల మంది పోలీసులతో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

**ఎన్నెన్నో విశిష్టతలు..**

తానిషా మహా ప్రభువు భద్రాద్రిలో జరిగే రామయ్య కల్యాణానికి ప్రతి సంవత్సరం గులాలు, పట్టు వస్త్రాలు పంపేవారు. ఇదే సంప్రదాయం నేటికీ కొనసాగుతోంది. ఇప్పటికి ప్రతి సంవత్సరం శ్రీరామనవమి నాడు భద్రాద్రిలో జరిగే స్వామివారి కళ్యాణానికి ముఖ్యమంత్రి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తారు. ఇంకా స్వామి వారి కళ్యాణ మండపం విశిష్టత ఎనలేనిది. రామయ్య కళ్యాణ తలంబ్రాలను భక్తులు ఎంతో పవిత్రంగా భావిస్తారు.

**మిథిలా స్టేడియం కళ్యాణ మండపం అద్భుతం**

ప్రతి సంవత్సరం శ్రీరామ నవమికి సీతారాముల కళ్యాణం మహోత్సవం మహా వైభవంగా జరుగుతుంది. లక్షలాది భక్తులు కన్నుల పండుగగా దర్శిస్తారు. ఆ కళ్యాణ మండపం అద్భుత శిల్ప కళాఖండం! అపురూప కమనీయ దృశ్య కావ్యం. 1960 సంవత్సరంలో ఈ మండప నిర్మాణం ప్రారంభమైంది. సుప్రసిద్ధ శిల్పాచార్యులు గణపతి స్థపతిచే ఈ



మండపం నిర్మాణం జరిగింది. తమిళ నాడు రాష్ట్రం దిండివనం గ్రామం నుండి ఆకుపచ్చ ధాతు రాయిని తెప్పించారు. భద్రాచల సమీపంలోని తాటాకుల గూడెంలో నుండి నల్ల రాయిని తెప్పించారు. శిల్పాచార్యుల నిర్మాణం దక్షతలో శిల్పుల చేతుల్లో శిలలు మైనమై పోయాయి. కళ్యాణ మండపం 31 చదరం లో ఉపోప పీఠంతో చేయబడింది. ఈ పీఠంపై వరుసలో 50 నడిచే ఏనుగులు చెక్కారు. ఉపో పీఠం పైభాగంలో పత్రోప పీఠం అమర్చారు. ఇది పద్మ దళాలతో కూడి ఉంటుంది. దీనిని 'పద్మజగతికంఠం' అంటారు. స్తంభూషణ లక్షణానుసారంగా ఒకొక్కక్క స్తంభపు ఉప పీఠాన్ని నిర్మించారు. ఆస్తంభాలు రాతి యొక్క వెలుపలి కొలతలు 11-8" చతురంలో ఉన్నాయి. ఇవి 6 భాగాలుగా ఉన్నాయి. ఒక్కొక్క భాగంలో క్షేత్ర మహాత్మ్యమును దర్శింపజేసారు.ముందు వరుసలో గరుత్మంతుడు, జయ విజయులను, ఒకవైపు ఆంజనేయ స్వామి, జయవిజయులను మరొక వైపు నిలిచారు. రామదాసు, శివధనుర్భంగం, చతుర్భుజ రాముడు, పాణిగ్రహణం, పోకల దమ్మక్క శేషశాయి, శ్రీరామ పట్టాభిషేకం, గీతోపదేశం జనక మహారాజు కన్యాదానం, పంచముఖ వాద్యం, భద్రునికి రామ సాత్మారం, ముందు వరుసలో ఉన్నాయి. శివ ధనుర్భంగం వృత్తాంతంలో రెండు పాణి గ్రహణంలో 16, పట్టాభిషేకంలో 12, కన్యాదానంలో 13 విగ్రహాలు మలచారు. శిల్ప శాస్త్ర ప్రకారం ఈ భాగాన్ని 'కంఠం' అని అంటారు. ఈ మండపంలో మరో అద్భుత నిర్మాణం కపోత పట్టిక. ఇందులో ఉత్తరాన ఎటుతుకం అనుభాగాలున్నాయి. దీనిలో మతలై అను పేరు గల కొన్ని వందల శిల్పాలు 21/2 అంగుళాల ఎత్తుగలవి ఉన్నాయి. పైభాగం చూరువలె ఉంటుంది. దీనినే 'కపోతకం' అంటారు. దీనిలో 13 పద్మ దళాలు, అష్టదిక్పాలకులు అష్టలక్ష్ములు, గరుత్మంతుడు, మహాసాలభంజికలు నిర్మించారు. పత్రోప పీఠంపై మెట్లు, మెట్లకు రెండు ప్రక్కల ఏనుగులు, కోలాటం ఆడే స్త్రీలు, హంసలు ఉన్నాయి. వృషభకుంజరం అంటే ఒకవైపు వృషభంగా మరోవైపు ఏనుగులా కనిపించే అద్భుత శిల్పం. ఈ పుత్రోప పీఠంపై పద్మాసనం నల్లరాతితో నిర్మించబడిన నిగనిగలాడుతుంటుంది. దీనిపైనే సీతారాముల కళ్యాణం జరుగుతుంది. 9 టన్నుల బరువు గల ఏకశిలతో ఇది నిర్మించబడింది. దీని అష్ట దళాలపై అష్ట మంగళం కనిపిస్తుంది. శంఖం, చక్రం, మత్స్య యుగ్మము, దర్పణం, స్వస్తికం, దీపం, పూర్ణ కుంభం, శ్రీవత్సం వీటిని అష్ట మంగళం అంటారు. ఈ మండపానికి 'షోడశ స్తంభ మండపం' అంటారు. ఇది 16 స్తంభాలతో విలసిల్లుతున్నది. ఈశాన్య స్తంభంలో అనేక శిల్ప శాస్త్ర, సాంకేతిక విషయాలున్నాయి. దీనిపై పద్మ పుష్కలం, అధిష్టానం, పద్మ దళాలు నిర్మించారు. ముందు భాగంలో చెక్కబడిన మూడు ముఖపత్రాలపై మూడు సింహాలు ఉన్నాయి. ఆ సింహాల నోళ్ళలో అదే రాతితో చెక్కిన రాతి గుండు ఉన్నాయి. ఇది చాలా అద్భుత ఆశ్చర్యకర శిల్పం. మఖ స్తంభంలో కమలా రామదాసుల శిల్పాలు, మంటప ద్వారమందు పడమరగా రుక్మిణీ సత్యభామా సమేతుడైన శ్రీకృష్ణుడు, ఆగ్నేయ స్తంభంపై శ్రీ భూదేవి సమేతుడైన పరవాసుదేవుడు, చెలికత్తెలతో శ్రీమహాలక్ష్మీ, ఆళ్వారులు, విరాజిల్లుతున్నారు. షోడశ భుజాలతో అలరారే సుదర్శన మూర్తి కూడా ఉన్నారు. నైరుతి స్తంభంలో ఉత్తర భాగంలో వృత్యస్త పాదారవిందుడైన వేణుగోపాలుడు, పై



భాగంలో వటపత్రశాయి కనులవిందుగా దర్శనమిస్తారు. తూర్పు వైపు సరస్వతీ దేవి వీణాపాణియై కనిపిస్తుంది. దక్షిణంగా కాళీయమర్దన, రాధాకృష్ణులు, హంస, బ్రహ్మ విలసిల్లుతున్నాయి. స్తంభాలకు పై భాగంలో నాలుగు మూలల్లో రాతి గొలుసులు వ్రేలాడుతున్నాయి. ఒక్కొక్క గొలుసుకు 4 అంగుళాల పొడవు గల 50 రింగులున్నాయి. పై కప్పు లోపలి భాగంలో 12 కోష్టములు రాశి చక్రం కనిపిస్తాయి. ఇంకా అనేక శిల్ప విశేషాలతో విరాజిల్లుతున్న ఈ కళ్యాణ మండపం భారతదేశ శిల్పకళా ఖండాలలో ఒకటిగా పేర్కొనవచ్చు. ఎంతో పవిత్రంగా భావిస్తారు. ఎక్కడా లేనివిధంగా కళ్యాణం లో మూడు సూత్రాలు కలిగిన మంగళ సూత్రాన్ని సీతమ్మ మెడలో ధరింపజేస్తారు.

**ఒకే రోజు రెండు సార్లు కళ్యాణం.**

శ్రీరామనవమి రోజు భద్రాద్రిలో రెండు సార్లు కళ్యాణం నిర్వహిస్తారు. వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా.. ఇది వాస్తవం. నవమి నాడు తెల్లవారుజామున రెండు గంటలకే ఆలయం తెరుస్తారు. సుప్రభాతం, అభిషేకం, ఆరాధన నిర్వహించాక గర్భాలయంలోని ధ్రువమూర్తులకు కళ్యాణం నిర్వహిస్తారు. ఈ తతంగం ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు సాగుతుంది. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, వేద పండితుల వేదోచ్చారణ నడుమ స్వామి వారి ఉత్సవ మూర్తులు పల్లకిపై ఊరేగింపుగా మిథలా స్టేడియంకు చేరుకుంటారు. అశేష భక్త జనం జయజయ ధ్వానాల నడుమ అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం వైభవంగా నిర్వహిస్తారు.

**అభిజిత్ ముహూర్తం అంటే.**

చైత్రశుద్ధ నవమి నాడు కర్కాటక లగ్నం, పునర్వసు నాడు శ్రీరామచంద్రుడు సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు జన్మించినట్లు పురాణాలు చెప్తున్నాయి. స్వామి వారు జన్మించిన సమయాన్నే శుభముహూర్తం గా భావించి భద్రాద్రిలో జరిగే కళ్యాణ తంతులో గుడ జీరక దారణం మధ్యాహ్నం 12 గంటలకు పెడతారు. సీతారాముల కళ్యాణంలో ఈ ముహూర్తాన్ని అభిజిన్ముహూర్తం గా పేర్కొంటారు.

**కళ్యాణంలో మూడు తాళిబొట్లు.**

ప్రపంచవ్యాప్తంగా ఏ దేవుని కళ్యాణంలో గాని, మానవుల కళ్యాణాల లో రెండు తాళి బొట్లు కలిగిన మంగళ సూత్రం దర్శనం ఇస్తుంది. కానీ భద్రాచలం పుణ్యక్షేత్రంలో శ్రీరామ నవమి నాడు నిర్వహించే శ్రీ సీతారాముల కళ్యాణంలో మాత్రం మూడు తాళిబొట్టు గల మంగళ సూత్రం మనం చూస్తాం. ఎందుకు మూడు తాళిబొట్టు గల సూత్రం కళ్యాణంలో అమ్మవారికి ధరింప చేస్తారంటే.. ఒకటి మామగారైన దశరథ మహారాజు తరపున, మరొకటి పుట్టింటి నుండి జనకమహారాజు తరపున, మూడవది సీతమ్మ తల్లిని తన కూతురుగా భావించి భక్త రామదాసు చేయించినది. అందుకే భద్రాద్రిలో నవమి నాడు కళ్యాణంలో మూడు తాళిబొట్టు కలిగిన మంగళ సూత్రం అమ్మవారికి ధరింపజేస్తారు.

**తలంబ్రాలు ఎరుపు రంగులో ఎందుకు ఉంటాయంటే.**

ఎక్కడైనా తలంబ్రాలు అంటే మనకు గుర్తుకు వచ్చేది పసుపు రంగు. కానీ భద్రాద్రిలో శ్రీరామనవమి నాడు కళ్యాణంలో ఉపయోగించే తలంబ్రాలు ఎరుపు రంగులో ఉంటాయి. దీనికి ఒక చారిత్రక కారణం ఉంది. తానీషా ప్రభువు భక్త రామదాసును బంధించిన తర్వాత, తానీషాకు రామ, లక్ష్మణులు కలలో సాక్షాత్కరించి, రామదాసు చెల్లించవలసిన పైకము చెల్లిస్తారు. రామదాసును బంధించి తాను చేసిన తప్పుకు పశ్చాత్తాపం చెందిన తానీషా, ప్రతి సంవత్సరం భద్రాద్రిలో జరిగే సీతారాముల వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో పాటు బుక్కా గులాల్ ను కానుకగా పంపేవారు. ఆ విధంగా తానీషా స్వామివారికి పంపే గులాల్ కళ్యాణ తలంబ్రాలలో కలపడం కారణంగా అవి ఎర్రగా మారేవి. ఇప్పటికీ అదే సంప్రదాయం కొనసాగిస్తూ.. కళ్యాణ తలంబ్రాలలో గులాల్, సుగంధ ద్రవ్యాలు కలుపుతున్నారు. అందుకే భద్రాద్రిలో కళ్యాణ తలంబ్రాలు ఎర్రగా ఉంటాయి.

## నేడు భద్రాచలానికి సిఎం రేవంత్ రెడ్డి

- **2000 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భద్రత**
- **డ్రోన్ కెమెరాలు, సీసీటీవీల నిఘా**
- **ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు**
- **పట్టణం బయట పార్కింగ్ సదుపాయాలు**
- **భక్తులకు త్రాగునీరు, పారిశుధ్యం ఏర్పాటు**
- **28న రామయ్య పట్టాభిషేకం**
- **గవర్నర్ శివప్రతాప్ శుక్ల హాజరు**
- **భక్తి, వైభవం, సంప్రదాయం కలిసిన మహోత్సవం**

భద్రాచలం,మార్చి 26,(డిడి9 వార్త)

భక్తుల కోసం 3 లక్షల లడ్డూ ప్రసాదం, 5 లక్షల తలంబ్రాల ప్యాకెట్లు సిద్ధం చేశారు. ప్రసాదం కోసం అదనపు కౌంటర్లు ఏర్పాటు చేశారు. మిథిలా స్టేడియాన్ని 20 సెక్టార్లుగా విభజించి టికెట్లు విక్రయిస్తున్నారు. భక్తులకు త్వరిత దర్శనం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సీఎం పర్యటన నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. 2000 మంది పోలీసులు విధుల్లో పాల్గొంటున్నారు. డ్రోన్ కెమెరాలు, సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పట్టణం బయట పార్కింగ్ సదుపాయాలు కల్పించారు. భక్తులకు త్రాగునీరు, పారిశుధ్య సదుపాయాలు కూడా ఏర్పాటు చేశారు. ఈ నెల 28న రామయ్య పట్టాభిషేకం కార్యక్రమం జరగనుంది. గవర్నర్ శివప్రతాప్ శుక్ల ఈ కార్యక్రమానికి హాజరై స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. భక్తి, వైభవం, సంప్రదాయం కలిసిన ఈ మహోత్సవం భద్రాచలంలో ఘనంగా కొనసాగుతోంది.



# విద్యార్థుల రేపటి భవిష్యత్తు కోసం రెండు కీలక పథకాలు

- **పోషకాహారంతో విద్యకు బలమైన పునాది**

**డీ డీ 9 వార్త, ములుగు టౌన్ :**

విద్యార్థుల ఆరోగ్యం, చదువు సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుంచి రెండు ముఖ్యమైన పోషకాహార పథకాలను ప్రవేశపెట్టేందుకు నిర్ణయం తీసుకుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతుందనీ ఏటూరు నాగారం కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త గా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 2 గొప్ప పథకాలు ప్రవేశ పెట్టడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రీప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులకు "బ్రేక్‌ఫాస్ట్ పథకం", అలాగే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్న ఇంటర్ విద్యార్థులకు "మధ్యాహ్న భోజన పథకం"ను విస్తరించనుంది.

**బ్రేక్‌ఫాస్ట్ పథకం**

**రోజుకు శక్తివంతమైన ప్రారంభం**

ఈ పథకం కింద ప్రతి విద్యార్థికి ప్రతిరోజూ అల్పాహారం అందించబడుతుంది. వారానికి మూడు రోజులు పాలు, మిగతా మూడు రోజులు రాగి జావ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ చర్యతో పాఠశాలకు ఖాళీ కడుపుతో వచ్చే పిల్లల సంఖ్య తగ్గి, వారి దృష్టి చదువుపై కేంద్రీకృతమవుతుందని అన్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఇప్పటివరకు పాఠశాల స్థాయిలో మాత్రమే ఉన్న మధ్యాహ్న భోజన పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వ జూనియర్ కళాశాలల వరకు విస్తరించనున్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు ఎక్కువ సమయం కాలేజీల్లో గడుపుతుండటంతో, వారికి సమయానికి పోషకాహారం అందించడం ద్వారా చదువు సామర్థ్యం పెరుగుతుందని ప్రభుత్వం విశ్వసిస్తోంది.

**రెండు పథకాలు?**

విద్యార్థులుఆకలితోతరగతల్లోఉండకుండాచూడటం పేద, మధ్య తరగతి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించడంపోషకాహార లోపం నివారించడంచదువుపై దృష్టి పెంపొందించడండ్రాప్‌అవుట్ రేటును తగ్గించడం

**విద్యార్థులకు కలిగే ప్రయోజనాలు**

శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది
మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి పెరుగుతుంది
తరగతిలో చురుకుదనం పెరుగుతుంది
పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించే అవకాశం



దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు తగ్గే అవకాశం

**ప్రభుత్వ అభిప్రాయం**

"ఈ వయసులో తీసుకునే పోషకాహారం విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయిస్తుంది. అందుకే మానవత కోణంలో ఈ రెండు పథకాలను ప్రవేశపెడుతున్నాం. విద్యార్థుల ఆరోగ్యం, విద్య రెండింటికీ సమాన ప్రాధాన్యం ఇస్తున్నాం" అని ప్రభుత్వం స్పష్టం చేసింది. , ఈ రెండు పథకాలు తెలంగాణలో విద్యా రంగానికి కొత్త దిశను చూపించనున్నాయి. పోషకాహారం మంచి చదువు అనే లక్ష్యంతో ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం, భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు అభిప్రాయపడుతున్నారు.

# పోలీస్ సిబ్బంది ఆరోగ్య భద్రత నిర్వీర్యమైందని ఆవేదన

**జనగామ మార్చి 26 (డిడి 9 వార్త ) బ్యూరో**

అసెంబ్లీలో పోలీస్ అంశాలపై పల్లా ఫైర్ - నియామకాలు, ప్రమోషన్లపై స్పష్టత ఇవ్వాలి రాష్ట్ర అసెంబ్లీలో పోలీస్ శాఖకు సంబంధించిన సమస్యలు మరోసారి చర్చకు వచ్చాయి. జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం నియామకాలు, ప్రమోషన్లు, ఆరోగ్య భద్రత అంశాలపై ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. పోలీస్ సిబ్బందికి సమాన ప్రమోషన్ విధానం అమలు చేయాలని, ఒకే రిక్రూట్మెంట్ బ్యాచ్‌లో చేరిన వారికి ఒకేసారి పదోన్నతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. జోన్‌ల మధ్య అసమానతల కారణంగా వరంగల్ జోన్‌లో ప్రమోషన్లు తీవ్రంగా ఆలస్యం అవుతున్నాయని పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఆరోగ్య భద్రత పూర్తిగా దెబ్బతిన్నదని, ప్రభుత్వ బకాయిలు చెల్లించకపోవడంతో అనేక హాస్పిటళ్లలో చికిత్స అందడం లేదని విమర్శించారు. ఈహెచ్ఎస్ స్కీమ్ అమలు విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17 లక్షల మంది అభ్యర్థులు పోలీస్ ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం వెంటనే కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని పల్లా డిమాండ్ చేశారు. పోలీస్ రిక్రూట్మెంట్‌పై తక్షణ నిర్ణయం తీసుకుని అసెంబ్లీలో స్పష్టత ఇవ్వాలని ఆయన ప్రభుత్వంను కోరారు.



# ఆత్మీయ మిత్రునికి కన్నీటి వీడ్కోలు పలికిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ మార్చి 26(డిడి 9 వార్త) బ్యూరో**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతకుంట్ల నరేందర్ రెడ్డి పార్థివ దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అశ్రునయనాలతో నివాళులు అర్పించారు. సుమారు మూడు దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనైన ఆయన, అంతిమ యాత్రలో పాల్గొని పాడే మోసి చివరి వీడ్కోలు తెలిపారు. తన రాజకీయ ప్రయాణంలో నరేందర్ రెడ్డి అందించిన మద్దతును స్మరించుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చిన ఎమ్మెల్యే, ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని సూచించారు. నరేందర్ రెడ్డి మరణం తనకు వ్యక్తిగతంగా, అలాగే నియోజకవర్గానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ మాజీ mla ముత్తిరెడ్డి యాదగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.





# రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా ఎస్సారెస్పీ కాల్వకు మరమ్మతులు.

- **అంతర్గం సర్పంచ్ ఆంగోత్ రవి కుమార్ నాయక్కి అభినందనలు తెలిపిన గ్రామ ప్రజలు.**

**డిడి9వార్త / పెద్దపల్లి మార్చి 27:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామంలోని ప్రధాన ఎస్ ఆర్ ఎస్ పి కాలువ గత కొద్ది నెలలుగా కాలువకు గండి పడి పక్కన ఉన్నటువంటి ఇండ్లలోకి నీరు చేరడం, ఇలా నీరు వృధా పోవడం వల్ల దిగువన పంట సాగు చేసుకునే రైతులకు సరైన నీరందక రైతుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఆంగోతి రవికుమార్ నాయక్ మాట్లాడుతూఎస్ ఆర్ ఎస్ పి ప్రధాన కాలువ నుండి వెళ్లే నీటి వలన దిగువన పంట సాగు చేసుకునే అటువంటి రైతులు ఎంతోమంది ఉన్నారు. గత కొద్ది నెలలుగా ఆ ప్రధాన కాలువకు గండిపడి కాలువను అంటుకొని ఉన్నటువంటి ఇండ్లలోకి వరద నీరు రావడం, అలాగే ఇలా నీరు వృధా పోవడం వల్ల దిగువన రైతులకు నీరు అందకపోవడంతో పంట పొలాలు పండించుకోవడం చాలా ఇబ్బందులకు గురవుతున్నారని గ్రహించిన గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తానే దగ్గరుండి కాలువపై ఉన్న మొక్కలను తొలగించి, కాలువకు గండి పడిన గండిని కాంక్రీట్ తో మూసి వేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ ఆంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. ఈ శుభ కార్యక్రమానికి కంకణం కట్టినటువంటి గ్రామ సర్పంచ్ ఆంగోతు రవికుమార్ నాయక్ కు గ్రామ ప్రజలు, గ్రామ రైతులు అభినందనలు తెలిపారు.





# వడ్డీచర్లలో ఉచిత హెల్మెట్ల పంపిణీ

**జనగామ మార్చి 26 (డిడి 9వార్త )బ్యూరో**

లింగాల ఘనపూర్ మండలంలోని వడ్డీచర్ల గ్రామంలో సర్పంచ్ చెరుకు కార్తీక్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు ఉచిత హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వార్డు సభ్యుల సహకారంతో సుమారు 250 హెల్మెట్లు ద్విచక్ర వాహనదారులకు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన డీసీపీ, ఎస్ఐలు హెల్మెట్ వినియోగం ప్రాముఖ్యతను వివరించి, ప్రమాదాల నివారణకు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. సర్పంచ్ చెరుకు కార్తీక్ గ్రామ ప్రజల భద్రతే లక్ష్యమని పేర్కొంటూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు.ఇ కార్యక్రమంలో గండి ఆంజనేయులు రేగు శ్రీశైలం కొంగరి యాకస్వామి రమ్య రేగు , యువత, గ్రామస్థులు పాల్గొన్నారు.





## కామ్రేడ్ ధర్మ భిక్షం 15వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

**బోనకల్,మార్చి 26,(డీడీ9 వార్త):**

మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలోకామ్రేడ్ ధర్మభిక్షం 15వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తారగాలి నాగేశ్వరావు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధం నాగేశ్వరరావు,గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బంధం నాగేశ్వరరావు,మోకు దెబ్బ సంఘం జిల్లా నాయకులు బంధం బాబుసురభి వెంకన్న,అనిల్ గౌడ్,దోప్ప ప్రసాద్ ముదిరాజ్,పండగ శేషాద్రి యాదవ్,భాస్కర్ ముదిరాజ్,మైనార్టీ సెల్ అమీన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఆరోగ్యమే నిజమైన సంపద

- **శ్రీరక్ష ఆరోగ్య యాత్ర లో డాక్టర్ జీవి**

**బోనకల్,మార్చి 26,(డీడీ9 వార్త):**

ప్రజల ఆరోగ్యమే నిజమైన సంపద అని చెప్పే మాటను చిరునోముల గ్రామం ఇంకోసారి నిజం చేసింది. డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామంలో నిర్వహించిన శ్రీరక్ష ఆరోగ్య యాత్ర గ్రామ సమాజానికి ఒక కొత్త ఆరోగ్య చైతన్యాన్ని అందించింది. గ్రామస్తులకు అరుదుగా లభించే కిడ్నీ,లివర్,రక్త పరీక్షలు ఈ యాత్రలో పూర్తిగా ఉచితంగా నిర్వహించారు.చాలా మంది గ్రామస్థులు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే అవకాశాన్ని వినియోగించుకున్నారు .ప్రజలందరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు, సర్పంచ్ చంద్రకళ స్వయంగా కార్యక్రమానికి హాజరై, గ్రామ ప్రజలు ఆరోగ్యం పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని అన్నారు.గ్రామ పెద్దలు ,వైద్య సిబ్బంది, స్వచ్ఛంద కార్యకర్తల కలిసి చేసిన సేవాయత్నం ఈ యాత్రను విజయవంతం చేసింది. గ్రామంలో ఇలాంటి ఆరోగ్య కార్యక్రమాలు తరచూ జరగాలని,అందరూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపాలని వారు ఆకాంక్షించారు.



## బిక్షపతిని పరామర్శించిన వేములపల్లి

- **కుటుంబానికి అండగా ఉంటాం**
- **మృతురాలి కుటుంబ సభ్యులకు రూ. 5000 ఆర్థిక సహాయం**



**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా లోని అబ్బా పురం గ్రామానికి చెందిన ఇందారపు బిక్షపతి అమ్మ మరణించడంతో సమాచారం తెలుసుకున్న టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు వేములపల్లి బిక్షపతి గ్రామానికి చేరుకుని మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులైన ఇందారపు బిక్షపతికి రూపాయలు ఐదువేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు తాము చేదోడువాదోడుగా ఉంటామని, అధైర్య పడవద్దని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు తో పాటు గ్రామస్తులు ఉన్నారు.

# రోడ్డు భద్రత పాటించండి, ప్రాణాలను కాపాడుకోండి.

- **అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి.**
- **ట్యాంకర్ డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించిన- ఎసిపి మడత రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్.**





**డిడి9వార్త / పెద్దపల్లి మార్చి 27:**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందనపల్లి గ్రామంలోని ఐఓసీఎల్ పెట్రోల్, డిపోలో అరైవ్ అలైవ్ కార్యక్రమం మూడవ దశలో భాగంగా అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ఆధ్వర్యంలో కుందనపల్లి లోని డిపోలో ట్యాంకర్ డ్రైవర్లకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించబడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ట్యాంకర్ డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి డ్రైవర్ బాధ్యత అని ఏసిపి రమేష్, సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సై బోయ వెంకటస్వామి తెలిపారు. ముఖ్యంగా ట్యాంకర్ డ్రైవర్లు దూర ప్రాంతాలకు ప్రయాణాలు చేసే సందర్భంలో జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని, అలసటతో డ్రైవింగ్ చేయరాదని, అలసట వచ్చిన వెంటనే డ్రైవర్లు పది నిమిషాలు పక్కకు ఆపుకొని విశ్రాంతి తీసుకొని డ్రైవింగ్ మొదలు పెట్టాలని సూచించారు. వేగ పరిమితులను పాటించడం, సీటుబెల్ట్ ధరించడం, మొబైల్ ఫోన్ వినియోగాన్ని నివారించడం, మద్యం సేవించి వాహనం నడపకూడదని స్పష్టం చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్యాంకర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణిస్తామని డ్రైవర్స్ పోలీస్ శాఖ వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపి మడత రమేష్, రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ప్రవీణ్ కుమార్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి ,పోలీస్ సిబ్బంది, ట్యాంకర్ డ్రైవర్స్, ఓనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘంపై తప్పుడు ఆరోపణలు చేయరాదు

- **ఆదివాసి గిరిజన చట్టాలకు జీవోలకు విరుద్ధంగా పనిచేస్తున్న కాంగ్రెస్, టిడిపి పార్టీ అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య పై చర్యలు తీసుకోవాలని మన్య సీమ రక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు డిమాండ్**



**మంగపేట మార్చి 26డీడీ 9 వార్త**

ములుగు జిల్లా మంగపేట మండలంలోని 26/3/2026 రోజున దిశ పత్రికలో ఎన్టీఆర్ విగ్రహంపై వివాదం మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య అనే వ్యక్తి మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నాం పద్మార్ రెవెన్యూ గ్రామం శివారు సర్వేనెంబర్ 95,96,లో ముక్తి పొట్టి ముక్తి బుచ్చయ్య ముక్తి పాపయ ఆదివాసి గిరిజన పట్టా భూములలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నిర్మించినది సరైనది కాదు గిరిజన పట్టా దారుని వద్ద కొనుగోలు చేయకుండా గిరిజనులను అడగకుండా దౌర్జనంగా మోసం చేసి బెదిరించి ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం సరైనది కాదు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యనయ్య గిరిజనేతరులకు కొమ్ము కాస్తున్నాడు ఎన్టీఆర్ ఏపి రాష్ట్ర ముఖ్యమంత్రిగా 1986 ఐటీడీఏ లు ఎన్టీఆర్ ఏర్పాటు చేయలేదు కొమరం భీం పోరాట ఫలితం గా ఆదివాసులపై పరిశోధన చేసిన హైమాండర్ వలన సలహాలు సూచన వలన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐటీడీఏ లు స్థాపించారు గిరిజన పట్టా భూములు గిరిజన 1/59,1/70, పెసా చట్టం 1998,2011, గిరిజన చట్టాల జోలికి వస్తే ఉరి తీయడం జరుగుతుంది అయ్యోరి యానయ్య మొదటి నుండి గిరిజనులకు గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడు సరైంది కాదని మన్య సీమ రక్షణ సమితి డోలు దెబ్బ సంఘం డిమాండ్ చేస్తున్నాం ఈ రాజకీయ పార్టీలు ఆదివాసి గిరిజన ప్రాంతాన్ని గిరిజన జాతుల అభివృద్ధి కాకుండా అడ్డుపడుతున్నారు అయ్యోరి యామయ్య కు కాంగ్రెస్ పార్టీకి ఆదివాసులు అభివృద్ధి చెందడం ఇష్టం లేదు ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం వల్లన గంపోనిగూడెం పోయిన సారి కురిసిన వర్షాలకు ఇండ్లన్నీ నీట మునిగాయి అది అయ్యూరి యానయ్య కు తెలియదా మొన్న పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ద్వారా మంజూరైన నిధులు సిసి రోడ్లు ఏ ఒక్క ఆదివాసి గూడెలకు గ్రామాలకు ఇవ్వలేదు ఇట్టి విషయంపై ఏ రోజు ఆదివాసి గుడెలకు గ్రామాల కొరకు మాట్లాడినటువంటి వారు గిరిజనేతరులను ఒప్పెయ్యడానికో మెప్పియ్యడానికో గిరిజన చట్టాలను తాకట్టు పెట్టడానికి తప్ప ఏ రోజు ఆదివాసుల పక్షాన మాట్లాడిన దాకాలేవు తను రాజకీయం చేస్తే చేసుకొని కానీ ఆదివాసుల జోలికి ఆదివాసుల హక్కుల జోలికి చట్టాల జోలికి వస్తే ఆదివాసి సంఘాలుగా ఊరుకునే ప్రసక్తి లేదు ఈ కార్యక్రమంలో మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు గొప్ప వీరయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆక తిరుమల్ రావు, ప్రధాన కార్యదర్శి తోలేం సుధాకర్, మన్యసీమ నాయకులు పున్నెం రాములు, పెద్దల రాంబాబు, తుడుం దెబ్బ సీనియర్ నాయకులు ఎట్టి సారయ్య, మన్య సీమ మహిళ జిల్లా నాయకురాలు తోలేం సౌమ్య, పుసం సావిత్రి, మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ మంగపేట మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, మన్య సీమ మండల నాయకులు జబ్బ నరేష్, కొమరం రవి, తదితరులు పాల్గొన్నారు

# అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

- **టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ**

**బోనకల్,మార్చి 26,(డీడీ9 వార్త):**



దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల,అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలల,సర్వశిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమం విజయవంతం కాకుండా అడ్డుకోవడం అప్రజాస్వామికమని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్ట్ కి తగ్గ మినిమం బేసిక్ పే ఇవ్వాలని ,ఆరోగ్య కార్డులను విడుదల చేయాలని, హాస్టళ్లలో కేర్ టేకర్లను నియమించాలని, రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా సెలవులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, రెగ్యులరైజ్ చేయాలని, గత సంవత్సర సమ్మె కాలపు హామీలు అమలు చేయాలని, వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు శాంతియుతంగా జరప తలపెట్టిన నిరసన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని భగ్నం చేయుటకు చేసిన ఈ అక్రమ అరెస్టులు సరికాదన్నారు.అక్రమ అరెస్టులను ఖండించిన వారిలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ కన్వీనర్ జల్లా కోటయ్య, మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి గోపాలరావు, మండల కోశాధికారి పి.నరసింహారావు, ఉపాధ్యక్షురాలు బి. సౌభాగ్య లక్ష్మి, మహిళ నాయకురాలు బి. నిర్మల, యు. గంగాభవాని, పి .రాణి, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, వి. రామారావు, అల్వాల నాగేందర్, సిహెచ్ కోటేశ్వరరావు, కే .సురేష్ తదితరులు ఉన్నారు

# మేడారంలో మరో దుర్ఘటన...!!

- గద్దెల వద్ద విరిగి పడుతున్న పిల్లర్ రాళ్లు...
- పూజారి కుమారుడికి తీవ్ర గాయాలు...
- కాలుపై పడిన పిల్లర్ రాయి... రక్తస్రావం తీవ్రం...
- అరుస్తూ కేకలు వేసిన బాలుడు...
- అంబులెన్స్‌లో వరంగల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు...
- గద్దెల పనుల నిర్మాణం లో నాణ్యతపై లోపం
- "పెద్ద రాయి పడితే ప్రాణాలు పోయేవి" – పూజారుల ఆగ్రహం...
- ఇటీవల కూడా ఇలాంటి ఘటనలు జరిగినట్లు ఆరోపణలు...
- పిల్లర్లలో పగుళ్లు... కూలిపోతున్న నిర్మాణం...
- పర్యవేక్షణలో నిర్లక్ష్యం – అధికారులపై విమర్శలు...
- దేవాదాయ శాఖ ఎక్కడ? అని ప్రశ్నిస్తున్న భక్తులు...






**ఏటూరునాగారం క్రైమ్ , మార్చి 26 (డీడీ 9 వార్త):**

మేడారం సమ్మక్క సారలమ్మ క్షేత్రంలో గద్దెల వద్ద మరో దుర్ఘటన చోటుచేసుకుంది. గద్దెల నిర్మాణ పనుల్లో నాణ్యత లోపం ఉందన్న అనుమానాలకు ఈ ఘటన మరింత బలం చేకూర్చింది.

గద్దెల కింద భాగంలో అమర్చిన చిన్న పిల్లర్ రాయి విరిగి పడడంతో, సమ్మక్క ప్రధాన పూజారి రమేష్ కుమారుడి కాలుకు తీవ్ర గాయాలు అయ్యాయి. ఘటన సమయంలో ఆ బాలుడు పిల్లర్ దగ్గర నిలబడి ఉండగా, ఆకస్మికంగా రాయి విరిగి పడింది.

రాయి బలంగా తగలడంతో బాలుడి కాలువేళ్లు పగిలి తీవ్ర రక్తస్రావం జరిగింది. బాలుడు కేకలు వేయడంతో సమీపంలో ఉన్న భక్తులు, స్థానికులు వెంటనే స్పందించారు. ప్రాథమిక చికిత్సగా గుడ్డతో కట్టు కట్టి, అంబులెన్స్‌లో వరంగల్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.

**పూజారులు, గ్రామస్తుల ఆగ్రహం**

ఈ ఘటనపై పూజారులు, గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గద్దెల నిర్మాణంలో నాణ్యత లేకపోవడమే రాళ్లు విరిగి పడటానికి కారణమని ఆరోపిస్తున్నారు. "ఇది చిన్న పిల్లర్ మాత్రమే... పెద్ద రాయి పడితే ప్రాణాలు పోయేవి" అంటూ పూజారులు మండిపడుతున్నారు. ఇటీవల కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయని వారు గుర్తుచేస్తున్నారు.

**పర్యవేక్షణ లోపమే కారణమా?**

మహా జాతర ముగిసిన తర్వాత సంబంధిత అధికారులు గద్దెల పనులను పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని స్థానికులు అంటున్నారు.కొన్ని ప్రాంతాల్లో పిల్లర్లలో ఇప్పటికే పగుళ్లు కనిపిస్తున్నాయని, వారం రోజుల క్రితమే ఒక పిల్లర్ కూలిన ఘటన జరిగినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు ఉన్నాయి.

**భక్తుల భద్రతపై ఆందోళన**

రోజురోజుకు భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో, గద్దెల వద్ద ఇలాంటి ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. "ఈరోజు ఒకటి... రేపు మరొకటి" అనే పరిస్థితి నెలకొంది.భక్తుల ప్రాణ భద్రత దృష్ట్యా వెంటనే పనులపై సమగ్ర విచారణ చేసి, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, పూజారులు డిమాండ్ చేస్తున్నారు.



## మల్లూరు ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి.

- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**మంగపేట మార్చి 26డీడీ 9 వార్త**

మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని, స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ సందర్శించి అభివృద్ధి ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని, వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు సౌలభ్యాలు ఆలయ అభివృద్ధి పై వెంటనే మాస్టర్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రధాన ఆర్చి నిర్మాణం, రోడ్డు విస్తరణ, కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ ఆర్కిటెక్ బృందం, దేవాదాయ శాఖ డి ఈ రమేష్ బాబు, తాసిల్దార్ తోట రవీందర్, ఆలయ ఈవో మహేష్, ఎంపీడీవో బద్రు నాయక్, ఆలయ అర్చకులు, సంబంధిత అధికారులు, దేవస్థానం మాజీ చైర్మన్లు సురేష్. సమ్మయ్య గార్లు స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## కళ్యాణ ఘడియలు సమీపిస్తున్న వేళ

- రాములోరి కళ్యాణానికి పర్ణశాలలో ముమ్మర ఏర్పాట్లు
- ఉచిత త్రాగునీరు సౌకర్యం స్నాన ఘట్టాలు మరుగుదొడ్లు తోపాటు చలువ పందిల్లు ఏర్పాటు
- భక్తులతో కిటకిటలాడుతున్న పర్ణశాల



**మార్చ్ 26 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి అనుసంధానమైనటువంటి పర్ణశాలలో రేపు జరగబోయే అనగా శుక్రవారం నాడు శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధం చేస్తున్నారు. వేలాదిగా భక్తులు తరలి వస్తారు కాబట్టి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండడానికి ఉచిత మంచినీరు సౌకర్యం మరియు పంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో కళ్యాణం జరిగే ప్రదేశంలో మరియు గోదావరి సమీపంలో మరుగుదొడ్ల ఏర్పాటుతోపాటు గుడి ప్రదేశం చుట్టూ చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వాహనాలలో వస్తారు కాబట్టి ఎటువంటి ఇబ్బంది కలగకుండా వాహనాలకు హైస్కూల్ ఎదురుగా ప్రత్యేకమైనటువంటి పార్కింగ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. అలాగే గోదావరి ఒడ్డున స్నాన ఘట్టాలు ఏర్పాటు చేయడంతోపాటు భక్తులకు ఎటువంటి ట్రాఫిక్ కష్టాలు లేకుండా దుమ్ముగూడం సీఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో పోలీస్ పహారా ఏర్పాటు చేయడం జరిగింది. విద్యుత్అధికారులు పంచాయతీ అధికారులు మరియు పర్ణశాల పంచాయతీ సర్పంచ్ వాగే ఖాదర్ బాబు దేవస్థానం సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.




## అంగన్వాడీ కేంద్రాన్ని, మరియు ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన సర్పంచ్ మడకం క్రిష్ణ..

- పిల్లల హాజరు శాతాన్ని, డైట్ మెనూ ను పరిశీలించిన సర్పంచ్..

**మణుగూరు.మార్చి 26(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని తోగ్గుడెం గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని, మరియు ప్రాథమిక పాఠశాలను గ్రామపంచాయతీ సర్పంచ్ మడకం క్రిష్ణ గురువారం నాడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా..అంగన్వాడీ స్కూల్ లో పిల్లలకు పెట్టే భోజనాన్ని పరిశీలించారు. వారికి ప్రతిరోజూ గుడ్డు పెడుతున్నారా లేదా,బాలింతలకు సరైన పోషక ఆహారం అందిస్తున్నారా అని అంగన్వాడీ టీచర్ సమక్షంలో తనిఖీ చేశారు.అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు.పాఠశాలలో పిల్లలకు ఎటువంటి భోజనం ఏర్పాటు చేస్తున్నారు, వారికి మెనూ ప్రకారం సక్రమంగా ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నారా అని మధ్యాహ్న భోజన సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల సిబ్బంది (ఉపాధ్యాయులు) రోజూ వస్తున్నారా లేదా మరియు చదువు విషయంలో పిల్లల పురోగతి ఏ విధంగా ఉందో అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పాఠశాలలో మంచినీటి సౌకర్యం, పిల్లల టాయిలెట్లు తదితర అంశాలను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో తోగ్గూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ మడకం క్రిష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు,రవిబాబు, శారద టీచర్ మరియు ఉప సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- మండల అధ్యక్షుడు :మేడుదుల వెంకన్న

**గోవిందరావుపేట, మార్చి 26 ( డి డి 9 వార్త):**

ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని గోవిందరావుపేట మండల ఉద్యమకారులు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షుడు మేడుదుల వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ, రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై చర్చించి స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించేందుకు నెల రోజుల్లో కమిటీ ఏర్పాటు చేస్తామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చి రెండు నెలలు గడిచినా ఎలాంటి చర్యలు కనిపించడం లేదని విమర్శించారు. ఉద్యమకారుల కష్టార్జితంతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం వారిని మర్చిపోయిందని, ఇది బాధాకరమని అన్నారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో నిర్ణయం తీసుకోకపోతే భారీ స్థాయిలో ముట్టడి కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు భక్తుల రాణి, పెండెం హేమాద్రి, అజ్మీర సురేష్, రేండ్ల శ్రీనివాస్, దేవి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కడారి తిరుపతి, దండుగల సింహాద్రి తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.



## 4వ తరగతి ఉద్యోగుల సంఘం
# క్యాలెండర్ ఆవిష్కరణ

**డీ డీ 9 వార్త, ములుగు :**

ములుగు జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ భవన్ లో 4వ తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండరును గురువారం ఆవిష్కరించారు. టీఎన్జీవోస్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలు రాజు మరియు కార్యదర్శి మేడి చైతన్య ఆధ్వర్యములో 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమేష్ మరియు కార్యదర్శి ఆగయ్య ఆధాక్షతన క్యాలెందరు ఆవిష్కరించడము జరిగినది. ఇట్టి కార్యక్రమానికి టీఎన్జీవోస్ ముఖ్య అతిధిగా 4వ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాస్య నాయక్ మరియు భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శంకరయ్య మరియు 4వ తరగతి ఉద్యోగస్తుల ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు.




## గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో ప్రవేశ దరఖాస్తులు

- **నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**
- **ప్రిన్సిపాల్ అయిలపాక ఝాన్సీ**



**డీ డీ 9 వార్త, ములుగు :**

ఎటువంటి దరఖాస్తు రుసుము లేకుండా, పూర్తిగా ఉచితంగా తెలంగాణ గిరిజన విద్యార్థుల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ ప్రతిభ కళాశాలల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ ల లో ప్రవేశాలకు 2026 27 విద్యా సంవత్సరానికి ఆన్లైన్ దరఖాస్తులు ఆహ్వానించబడ్డాయి. కావున ఆసక్తి గల ఎస్టి విద్యార్థులు 12032026 నుండి 07042026 వరకు ఆన్లైన్ ద్వారా ఎటువంటి పరీక్ష ఫీజు లేకుండా స్వీకరించబడునని ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి డి. హరిసింగ్ ఆదేశానుసారం ములుగు, ఇంచర్ల గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ ఐలపాక ఝాన్సీ ఒక ప్రకటనలో తెలిపారు.

## నేడు పసరలో శ్రీ సీతారాముల కళ్యాణం

**గోవిందరావుపేట,మార్చి 26( డి డి 9 వార్త )**

పసర గ్రామంలోని శ్రీ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని (నేడు) శుక్రవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. దైవజ్ఞులచే నిర్ణయించబడిన అభిజిత్ లగ్నంలో మధ్యాహ్నం 12 గంటలకు ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. ఈ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయబద్ధంగా నిర్వహించబడనున్నాయి. గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారని నిర్వాహకులు భావిస్తున్నారు. ఈ సందర్భంగా "అగ్నికుల క్షత్రియ" సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం కూడా నిర్వహించనున్నారు. శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి పసర గ్రామపంచాయతీ ప్రజలు, భక్తులు సకుటుంబసపరివారంగా హాజరై విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.



# శ్రీరామనవమి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ..

- **శ్రీ సీతారాముల కళ్యాణానికి ముస్తాబైన కూనవరం రామాలయం..**

**మణుగూరు.మార్చి 26(డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలంలోని కూనవరం గ్రామం లోని హనుమాన్, లక్ష్మణ సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి ఆలయంలో శ్రీరామనవమి సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ వారు విస్తృత ఏర్పాట్లను చేశారు. సీతారామచంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని, అందుకు తగిన విధంగా..భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేశామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. వేసవి ఎండలను దృష్టిలో ఉంచుకుని వృద్ధులకు,చిన్నపిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చలువ పందిళ్లను ఏర్పాటు చేశామని, చల్లని మజ్జిగ,త్రాగు నీరు అందుబాటులో ఉంచినట్టు వారు తెలిపారు. అలాగే భక్తులు కూర్చొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించేందుకు వీలుగా పెద్ద పెద్ద షామియానాలు ఏర్పాటుచేశారు.స్వామివారి కళ్యాణం అనంతరం మహా అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలియచేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సీతారామచంద్రస్వామి వారి కళ్యాణాన్ని కనులారా వీక్షించి,తరించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.





# ఎన్టీఆర్ విగ్రహం తొలగింపు డిమాండ్‌పై కాంగ్రెస్ ఆగ్రహం

- **నందమూరి తారక రామారావు సేవలను గుర్తుంచుకోవాలన్న కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయ్యూరి యానయ్య**
- **డోలు దెబ్బ నాయకులు నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని డిమాండ్**

**మంగపేట, మార్చి 26 డీడీ 9 వార్త**



మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్డులో అభిమాన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని తొలగించాలంటూ డోలు దెబ్బ నాయకులు డిమాండ్ చేయడం పై కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి అయ్యూరి యానయ్య ఆదివాసీ సంఘాల నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా 1986లో ఆదివాసీల అభ్యున్నతికి ఐటీడీఏలను ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసీ విద్యావంతులకు ఉద్యోగావకాశాలు కల్పించిన ఘనత నందమూరి తారక రామారావుదేనన్నారు. ములుగు జిల్లాలోని మారుమూల గిరిజన ప్రాంతాల్లో సంక్షేమ హాస్టళ్లను ఏర్పాటు చేసి అనేక మంది విద్యార్థులకు విద్యాబుద్ధులు అందించారని, పేదల కోసం రూ.2 కిలో బియ్యం, గృహ వసతి వంటి పథకాల ద్వారా సేవలందించిన మహానుభావుడని కొనియాడారు. అలాంటి నాయకుని విగ్రహాన్ని తొలగించాలని డిమాండ్ చేయడం తగదని స్పష్టం చేసిన యానయ్య, డోలు దెబ్బ నాయకులు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు చాద మల్లయ్య, మాజీ ఎంపీటీసీ సారయ్య, నాయకులు బాలయ్య, ఆదినారాయణ, నగేశ్, సుధాకర్, లక్ష్మీపతి, మోడెం సత్యం, సతీష్, స్వామి, నరేంద్ర, రాంబాబులు పాల్గొన్నారు.

# వాల్మిడి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ఉత్సవ కమిటీ నియామకం

- **ఎమ్మెల్యేకు ధర్మకర్తల కృతజ్ఞతలు**

**పాలకుర్తి మార్చి 26(డిడి 9 వార్త)**



పాలకుర్తి మండలం వాల్మిడి గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయానికి ఉత్సవ కమిటీని ఎండోమెంట్స్ శాఖ నియమించిన నేపథ్యంలో కమిటీ సభ్యులు మరియు ధర్మకర్తలు హర్షం వ్యక్తం చేశారు కమిటీ సభ్యులుగా పలేపు సతయ్య వీరమల్ల రామకృష్ణ నిమ్మ మంజుల పిట్టాల యకయ్య దండేపల్లి నాగరాజు లను నియమించారు ఈ కమిటీ నియామకానికి కృషి చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డికి ధర్మకర్తలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు దేవాలయ అభివృద్ధి ఉత్సవాల నిర్వహణకు ఎమ్మెల్యే చూపుతున్న ఆసక్తి అభినందనీయమని పేర్కొన్నారు ఈ సందర్భంగా ధర్మకర్తలు మాట్లాడుతూ భక్తుల సౌకర్యాలు మెరుగుపరచడం ఉత్సవాలను సజావుగా నిర్వహించడం ఆలయ అభివృద్ధికి కమిటీ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు ఇకపై జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఉత్సవాలను భక్తులకు మరింత భక్తిశ్రద్ధలతో అందించేందుకు కమిటీ సభ్యులు కృషి చేస్తారని తెలిపారు కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు ఉత్సవాలను భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా నిర్వహిస్తామని తెలిపారు దేవాలయ పరిపాలన మరింత మెరుగుపడేందుకు అందరూ కలిసి పనిచేస్తామని చెప్పారు

# పెద్దపల్లిలో మినీ ఇస్రో!!

- అంగరంగ వైభవంగా అంతరిక్ష మహోత్సవం
- నింగికి నిచ్చెన వేసిన కృష్ణవేణి విద్యార్థులు
- ప్రయోగాత్మక విద్యకు కేరాఫ్ అడ్రస్ అయిన కృష్ణవేణి
- “స్పేస్ ఆన్ వీల్స్” ప్రత్యేక ఆకర్షణ
- కృష్ణవేణి సైన్స్ ఫేర్ గ్రాండ్ సక్సెస్
- నాడు కల.. నేడు కళ్లెదుట



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లా పన్నూరులోని సాయిరాం గార్డెన్స్ వేదికగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘గ్లోబల్ సైన్స్ ఫేర్, స్పేస్ ఎగ్జిబిషన్2026’ విజ్ఞాన శిఖరమై నిలిచింది. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతకు అద్దం పడుతూ ఇస్రో, కే ఐ ల్యాబ్స్ భాగస్వామ్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి సారిగా ఒక చారిత్రాత్మక ఘట్టంగా ఆవిష్కృతమైంది. కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ నాయకత్వంలో అత్యంత వైభవంగా సాగిన ఈ ప్రదర్శనలో సుమారు 3000 మందికి పైగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని సరికొత్త ఆవిష్కరణలను వీక్షించారు. ముఖ్యంగా ఈ ఎగ్జిబిషన్‌లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ రూపొందించిన “స్పేస్ ఆన్ వీల్స్” బస్సు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి విద్యార్థులను విశేషంగా ఆకట్టుకోగా, ఉపగ్రహ నమూనాలు, రాకెట్ ప్రయోగాల విశేషాలు భావి శాస్త్రవేత్తల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్త డా. ఆర్. శ్రీనివాస్, ఆర్జీ3 జిఎం మధుసూదన్, రామగిరి ఎంఈఓ కొమురయ్య, కల్వచర్ల సర్పంచ్ శారదకుమారస్వామి, కే ఐ ల్యాబ్స్ వ్యవస్థాపకుడు కరీం ఇమ్రాన్ హాజరై విద్యార్థుల నైపుణ్యాన్ని అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన వినూత్న సైన్స్ ప్రాజెక్టులు ప్రయోగశాలను తలపించగా, కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా ప్రయోగాత్మక విద్య ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా సాగిన ఈ అంతరిక్ష మహోత్సవం అత్యంత ఘన విజయాన్ని సాధించిందని పాఠశాల యాజమాన్యం గర్వంగా ప్రకటించింది. ఒకే వేదికపై ఇస్రో సాంకేతికత, విద్యార్థుల ప్రతిభ కలుసుకోవడం జిల్లా విద్యా రంగంలో ఒక మైలురాయిగా నిలిచిపోయింది.







## పుణ్యక్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ బంపర్ ఆఫర్!!

- గోదావరిఖని నుండే అయోధ్య, కాశీ యాత్ర
- రోజుల్లో ముఖ్య పుణ్యక్షేత్రాల సందర్శన
- రాజధాని ఏసీ బస్సులో సుఖవంతమైన ప్రయాణం
- డిపో మేనేజర్ ఎం.నాగభూషణం



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**

ఆర్టీసీ సంస్థ గోదావరిఖని డిపో నుండి అయోధ్య, కాశీ పుణ్యక్షేత్రాల దర్శనం కోసం ప్రత్యేక 'రాజధాని' ఏసీ బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసింది. ఈ ప్రత్యేక బస్సు 2026 మార్చి 28వ తేదీ శనివారం మధ్యాహ్నం 1గంటకు గోదావరిఖని నుండి బయలుదేరుతుంది. ఈ సుదీర్ఘ యాత్రలో భాగంగా ప్రయాణీకులు మైహార్, ప్రయాగ్‌రాజ్, అయోధ్య, కాశీ, రాంటెక్, చాందా మహంకాళి వంటి ప్రముఖ ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించవచ్చు. యాత్ర పూర్తయ్యాక తిరిగి ఆరో రోజున బస్సు గోదావరిఖనికి చేరుకుంటుంది. ఈ యాత్రకు సంబంధించి టికెట్ ధర పెద్దలకు రూ. 7,800గాను, పిల్లలకు రూ. 6,500గాను నిర్ణయించారు. భక్తులు, ప్రయాణీకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ ఎం.నాగభూషణం ప్రకటనలో కోరారు. బుకింగ్, ఇతర పూర్తి వివరాల కోసం 7013504982 లేదా 7382847596 నంబర్లను సంప్రదించవచ్చు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆర్టీసీ కల్పిస్తున్న ఈ ఏసీ బస్సు ప్రయాణం భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉండనుంది.

## షైన్ హై స్కూల్ లో శ్రీరామనవమి వేడుకలు

**బోనకల్,మార్చి 26,(డీడీ9 వార్త):**

స్థానిక షైన్ హై స్కూల్ లో ముందస్తు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారుల సంప్రదాయ వస్త్రధారణ పాఠశాల వాతావరణాన్ని పండుగ వేదికగా మార్చింది.పానకం, వడ పప్పు మరియు పులిహోర తయారు చేసి పిల్లలకు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా మాట్లాడుతూ శ్రీరాముడి గొప్పతనాన్ని శ్రీరామ నవమి ప్రత్యేకతను వివరించారు .ఈ కార్యక్రమంలో కరెస్పాండంట్ షేక్ అన్సర్ పాషా,డైరెక్టర్ షేక్ లాల్ మహమ్మద్, ప్రిన్సిపాల్ అయిటిపాముల శ్వేత, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

- (పివైఎల్)జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్

**మార్చ్ 26 డిడి 9 వార్త దుమ్ముగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం లక్ష్మినగరం మునకనపల్లి గ్రామాలలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 95వ వర్ధంతి వారోత్సవాలను నిర్వహించడం జరిగింది. కామ్రేడ్ జోగారావు అధ్యక్షత జరిగిన ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ ,ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ బ్రిటిష్‌పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ఉరితాడును ముద్దాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ మరణించి 95 సంవత్సరాలు అయినప్పటికీ దేశంలో నిజమైన స్వాతంత్ర్యం లేదన్నారు. భగత్ సింగ్ లాంటి పోరాట చైతన్యం కలిగిన యువతరం ఈ దేశానికి అవసరం అన్నారు. దేశంలో అధికారంలో ఉన్న మతోన్మాద బిజెపి ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేస్తున్న తప్పుడు చట్టాల మూలంగా దేశ సంపద మొత్తం కార్పోరేట్ శక్తుల చేతిలోకి వెళ్లిందన్నారు. దేశ వనరులను, దేశ సంపదను కార్పొరేట్ పెట్టుబడుదారులకు గంపగుత్తగా అప్పగించే దళారీ ప్రభుత్వాలను యువతరం ప్రశ్నించాలన్నారు. ఒకపక్క సామ్రాజ్యవాదం, మరొక పక్క పెట్టుబడిదారీ విధానం వారి మధ్య జరుగుతున్న ఆధిపత్యం మూలంగా మూడో ప్రపంచ యుద్ధానికి పరిస్థితులు దారితీస్తున్నాయన్నారు. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ఖండించాల్సిన భారత ప్రభుత్వం అమెరికాకు తొత్తుగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్రంలో, దేశంలో చమురు, గ్యాస్ ధరలు విపరీతంగా పెరుగుతూ ప్రజల జీవనం స్తంభించే పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. మరో పక్క రాష్ట్రంలో, దేశంలో నిరుద్యోగం రోజురోజుకు పెరిగిపోతూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పెడదారిన పడుతుందన్నారు. ప్రభుత్వాలు, పాలకులు ఎన్నికల నాడు అనేక ఉచిత వాగ్దానాలను చేసి అమలు జరపడంలో విఫలం అవుతున్నారన్నారనీ . దేశంలో స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం మరో స్వాతంత్ర్య ఉద్యమానికి యువత సిద్ధం కావాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో పోరాడి దేశ భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.






## అత్యాధునిక వైద్య సేవలే లక్ష్యం!!

- మౌలిక సదుపాయాల బలోపేతం
- అదనపు యంత్రాల ఏర్పాటు
- వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**

రామగుండం జనరల్ ఆసుపత్రిని గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అదనపు పరికరాల ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలోని అవుట్ పేషెంట్ విభాగాలు, క్రిటికల్ కేర్ సెంటర్, ఎస్.ఎన్.సి.యూ, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, ఫిజియోథెరపీ విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, అక్కడ అందుతున్న సేవలపై ఆరా తీశారు. ముఖ్యంగా ఆసుపత్రిలో అదనంగా ఒక ఎక్స్ రే మెషీన్, అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఏర్పాటు చేయాలని, ఫిజియోథెరపీ విభాగం నిర్వహణకు అవసరమైన సిబ్బందిని నియమించాలని సూచించారు. సదరం విభాగంలో చేసిన ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూనే, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా పనిచేయాలని స్పష్టం చేశారు.





## బస్సుల కొరతపై అసెంబ్లీలో పల్లా ఆవేదన – పరిష్కారానికి మంత్రి హామీ

**జనగామ మార్చి26(డిడి 9వార్త )బ్యూరో**

జనగామ నియోజకవర్గంలో రవాణా సమస్యలపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశంలో గళం వినిపించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గ్రామీణ ప్రాంతాల్లో బస్సుల కొరత, నిలిచిపోయిన రూట్ల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో పలు రూట్ల పునరుద్ధరణ, కొత్త రూట్ల విస్తరణపై వినతి పత్రం సమర్పించారు. సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.



## వలస కార్మికుల సంక్షేమమే లక్ష్యం!!

- కార్మికులకు కుల ధ్రువీకరణ కల్పించాలి
- వలస కార్మికుల బిడ్డల చదువుల కోసం చొరవ తీసుకోవాల
- ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులపై పోలీస్ వెరిఫికేషన్ భారం తగ్గించాలి
- కార్మికుల నుండి రూ. 1500 వసూలా? ఇది సమంజసం కాదు
- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జరిగిన శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ....గత 50 ఏళ్లుగా ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ వంటి రాష్ట్రాల నుంచి వలస వచ్చి ఇక్కడి పరిశ్రమల్లో కూలీలుగా మగ్గుతున్న నిరుపేద కుటుంబాలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. వారికి కుల ధ్రువీకరణ పత్రాలు అందజేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తిస్తాయని, అలాగే వారి పిల్లలకు ఉన్నత చదువుల్లో రిజర్వేషన్లు లభించి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఎన్టీపీసీ వంటి భారీ పరిశ్రమల్లో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్టు కార్మికుల సమస్యలను కూడా ఆయన సభ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పోలీస్ వెరిఫికేషన్ సర్టిఫికెట్ పేరుతో కార్మికుల నుండి 1500 రూపాయల వరకు వసూలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేద కార్మికులపై ఈ ఆర్థిక భారం పడకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, పోలీస్ వెరిఫికేషన్ ప్రక్రియను సరళీకృతం చేసి కేవలం సాధారణ రుసుముతోనే సర్టిఫికెట్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## వేసవి నీటి సమస్యలపై ముందస్తు చర్యలు

- అధికారులకు మేయర్ ఆదేశాలు
- రామగుండం నగరంలో నీటి కొరత నివారణకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచన

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**

వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా ముందస్తు చర్యలు చేపట్టడానికి కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని వేసవి కాలంలో నీటి ఎద్దడితో ప్రజలు ఇబ్బందులు పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వేసవి కార్యాచరణ ప్రణాళిక అమలు కోసం అవసరమైన నిధుల మంజూరుకు అంచనాలు రూపొందించి, సకాలంలో ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్లు ప్రస్తావించిన సమస్యలను ప్రథమ ప్రాధాన్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అదేవిధంగా వీధి దీపాల నిర్వహణలో ఎనర్జీ సేవింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని, వాహనాల మరమ్మత్తులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి శానిటేషన్ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్.ఇ. గురువీర, ఈఈ పి.వి. రామన్, డీఈలు ఆఫ్తాబ్, శాంతి స్వరూప్, జగదీష్, షాబాజ్, ఏఈలు జమీల్, తేజస్విని, మీర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.






# గర్జించిన ఆర్టిజన్ కార్మికులు!!

- విద్యార్హత బట్టి కన్వర్షన్ ఇవ్వాలి
- ఏపీఎస్సీబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాల్సిందే
- పదోన్నతులే లక్ష్యం.. ప్రభుత్వం దిగి రాకుంటే పోరాటం తప్పదు
- డివిజన్ వ్యాప్తంగా నిలిచిపోయిన పనులు
- ఏప్రిల్ 8 నుండి రాష్ట్రవ్యాప్త సమ్మె
- సీనియర్ నాయకులు వడ్డేపల్లి సురేష్

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**







తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో కొన్నేళ్లుగా సేవలందిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, ముఖ్యంగా వారి విద్యార్హతను బట్టి కన్వర్షన్ ప్రక్రియను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు సీనియర్ నాయకులు వడ్డేపల్లి సురేష్. ఈ మేరకు గురువారం తెలంగాణ విద్యుత్ ఆర్టిసాన్స్ కన్సాలిడేటెడ్ జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రామగుండం డివిజన్ కార్యాలయం వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం డివిజన్ పరిధిలోని అన్ని సెక్షన్ల నుండి ఆర్టిజన్ కార్మికులు స్వచ్ఛందంగా, భారీ సంఖ్యలో తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేయడంతో కార్యాలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా నాయకులు సురేష్ మాట్లాడుతూ......ఒకే సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఒకే రకమైన నిబంధనలు ఉండాలని, తక్షణమే ఏపీఎస్సీబీ సర్వీస్ రూల్స్‌ను ఆర్టిజన్లకు కూడా వర్తింపజేయాలని ఈ సందర్భంగా గట్టిగా డిమాండ్ చేశారు. అర్హత ఉన్నప్పటికీ పదోన్నతులు లేక, సరైన గుర్తింపు లేక కార్మికులు ఆర్థికంగా, సామాజికంగా నష్టపోతున్నారని, ప్రభుత్వం ఇకనైనా మొండివైఖరి వీడి తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ప్రభుత్వం తమ డిమాండ్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, ఏప్రిల్ 8వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగినా దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో కొంకటి శ్రీనివాస్, ఆవుల మహేష్, దుర్గం విశ్వనాథ్, మల్లారపు ప్రభాకర్, జి.కిరణ్, బోరే శ్రీనివాస్, ఎస్. రవి, సందీప్, శరత్, సుధాకర్, జనార్ధన్, రవికుమార్, తేజ, వేణు, ప్రణయ్, వందలాది మంది కార్మికులు పాల్గొని నిరసనను విజయవంతం చేశారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, తమ హక్కులు సాధించే వరకు పోరాటం ఆపబోమని నినదిస్తూ ఈ కార్యక్రమాన్ని ముగించారు.

# శ్రీరామ నవమి సందర్భంగా కట్టుదిట్టమైన బందోబస్త్

- ఏసీపీ మడత రమేష్ ప్రత్యక్ష పరిశీలన
- గోదావరిఖని శ్రీకోదండ రామాలయంలో భక్తుల రద్దీకి ప్రత్యేక భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**



శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని గోదావరిఖని 1టౌన్ శ్రీకోదండ రామాలయంలో రేపు నిర్వహించనున్న శ్రీరామ కళ్యాణోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ స్వయంగా పరిశీలించారు. పండుగ సందర్భంగా భక్తుల భారీ రద్దీ ఉండే అవకాశం ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆలయ పరిసరాల్లో పోలీసు సిబ్బందిని నియమించి బ్యారికేడ్లు ఏర్పాటు చేసి, క్యూలైన్ల ద్వారా భక్తులను సజావుగా పంపించేలా చర్యలు చేపట్టామని తెలిపారు. భక్తుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. పండుగ వేళ శాంతి భద్రతలు కాపాడటంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వరరావు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.








# అంభరాన్నంటిన శ్రీ సీతారాముల ఉత్సవం...!!

- **కాటాపురంలో భక్తి వైభవం... అందంగా ముస్తాబైన రామాలయం...**
- **ఆలయ కమిటీకి శాలువాలతో సన్మానం... గ్రామ పెద్దలు, భక్తుల భారీ పాల్గొనడం...**
- **వేలాదిమంది ఎదురు చూసిన సీతారాముల కళ్యాణం ప్రారంభం... ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహణ...**
- **మామిడి తొరణాలతో ఆలయ అలంకరణ... నాగులమ్మ దేవతకు ప్రత్యేక పూజలు**

**ఏటూరునాగారం క్రైమ్,మార్చి 26 (డీడీ9 వార్త):**

అంభరాన్నంటిన భక్తి వైభవంతో కాటాపురం గ్రామంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభమైంది. రామాలయం అద్భుతంగా ముస్తాబై భక్తులను ఆకట్టుకుంది. ఆలయ కమిటీకి శాలువాలతో సన్మానం నిర్వహించగా, గ్రామ పెద్దలు, కమిటీ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్న శ్రీ సీతారాముల కళ్యాణం సందర్భంగా, ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మామిడి తొరణాలతో ఆలయాన్ని అలంకరించి, పూజా కార్యక్రమాలు ఘనంగా చేపట్టారు. ఊరి చివరలోని నాగులమ్మ దేవతకు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు సమర్పించారు.




**ఊరినడిబొడ్డున అంగరంగ వైభవంగా ఎదురుకోలు**

ఎదురుకోలు కార్యక్రమానికి ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం నుంచి ఊరేగింపుగా బయలుదేరిన సీతారాములు గ్రామ వీధుల గుండా ప్రయాణించారు. మార్గమధ్యంలో మహిళా భక్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. గ్రామ నడిబొడ్డున జరిగిన ఎదురుకోలు కార్యక్రమం అంగరంగ వైభవంగా సాగింది. సీతమ్మవారి వర్గం ఒక వైపు నుంచి, రాములవారి వర్గం మరో వైపు నుంచి వచ్చి మూలమలుపు వద్ద కలుసుకుని పరస్పరం ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరిగే సీతారాముల కళ్యాణానికి శుభ లగ్నాన్ని నిర్ణయించారు. రాత్రి 8 గంటల 50 నిమిషాలకు జరిగిన ఈ ఎదురుకోలు కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అనంతరం మళ్లీ ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఈ ఉత్సవంలో మహిళలు, యువకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తి భావాన్ని చాటారు. సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించేందుకు అన్నివర్గాల ప్రజలు ఒకటయ్యారు




# ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ను ఘనంగా సన్మానించిన... లయన్స్ క్లబ్ గవర్నర్ Ln రేపాల మదన్ మోహన్ గారు..

**మణుగూరు.మార్చి 26(డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలోని లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు వారి ఆధ్వర్యంలో గురువారం నాడు ఏర్పాటుచేసిన వివిధ సేవా కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ గవర్నర్ Ln రేపాల మదన్ మోహన్ మరియు Ln రేపాల విజయలక్ష్మి గార్లు హాజరుకావడమైంది. ఈ సందర్భంగా సమితి సింగారం గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ను శాలువాతో సన్మానించి మెమొంటో బహుకరించి అభినందనలు & శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వారి సేవా కార్యక్రమాలలో భాగంగా సమితి సింగారం గ్రామపంచాయతీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ప్రెసిడెంట్ మీరా హుస్సేన్, సెక్రటరీ నాగేశ్వరరావు, ట్రెజరర్ శ్రీనివాస్ మరియు లయన్స్ క్లబ్ పెద్దలు డాక్టర్ దుస్స సమ్మయ్య, గాజుల పూర్ణచంద్రరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జా త్రిమూర్తులు, ఎండి యాకూబ్ అలీ, మిరియాల భాస్కర్, పోట్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




## చలో అసెంబ్లీ నేపథ్యంలో నేతల అరెస్టులు – సింగరేణి జాగృతి ఆగ్రహం

- **అర్ధరాత్రి అరెస్టులు ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన**
- **సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మరియు రాష్ట్ర నాయకుడు బొగ్గుల సాయి కృష్ణ విమర్శలు**

**పెద్దపల్లి బ్యూరో, మార్చి 26 (డిడి9 వార్త):**

చలో అసెంబ్లీ కార్యక్రమం నేపథ్యంలో సింగరేణి జాగృతి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్ మరియు నాయకుడు బొగ్గుల సాయి కృష్ణని అర్ధరాత్రి సమయంలో పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై గళమెత్తుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడం దుర్మార్గమని వారు ఆరోపించారు. చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని పోలీసులు బలవంతంగా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..., తెలంగాణలో నిజంగా ప్రజాస్వామ్యం ఉందా? లేక పోలీసులతో పాలన సాగుతున్నదా? అని ప్రశ్నించారు. శాంతియుతంగా నిరసన తెలిపే ప్రాథమిక హక్కును కాలరాయడం ప్రభుత్వ అరాచకత్వానికి పరాకాష్ట అని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే అరెస్టులు చేయడం వారి అభద్రతాభావాన్ని సూచిస్తోందని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి అబద్ధాలతో ప్రజలను నమ్మించి, ఇప్పుడు ప్రజలు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక ప్రభుత్వం ఉలిక్కిపడుతోందని అన్నారు.




## విద్యార్థుల్లో పచ్చదనం, ఆరోగ్యంపై అవగాహన

**జనగామ, మార్చి 26 (డిడి 9 వార్త):**

లింగాలగణపురంలోని టీజీఎంఎస్ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్స్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఎడ్ల లావణ్యరాజు, ఉపసర్పంచ్ రాజయ్య, వార్డు సభ్యుడు సతయ్య హాజరయ్యారు. ప్రిన్సిపాల్ సునీత, స్కూల్ చైర్మన్ పద్మ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. పచ్చదనం పెంపొందించుకోవడం, ఆరోగ్యకరమైన ఆహార అలవాట్లు అవలంబించడం అవసరమని సూచించారు. విద్యార్థులు చెట్ల పెంపకం, పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తెలిపారు.




## దమ్మపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గొంది మురళి మోహన్ ఘన విజయం...

**అశ్వరావుపేట:మార్చి26(డిడి 9 వార్త)0**



దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి కం ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు గురువారం ఉత్సాహభరితంగా జరిగాయి. అత్యంత ఉత్కంఠగా సాగిన అధ్యక్ష పదవి పోరులో గొంది మురళి మోహన్ ఘన విజయం సాధించారు. అసోసియేషన్ పరిధిలోని మొత్తం 13 ఓట్లకు గాను 12 ఓట్లు పోల్ అవ్వగా, మెజారిటీ సభ్యులు మురళి మోహన్ వైపు మొగ్గు చూపారు. అధ్యక్ష పదవికి ఎన్నిక నిర్వహించగా, మిగిలిన కీలక బాధ్యతలకు సభ్యులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఉపాధ్యక్షుడిగా ముప్పుడి శ్యామ్ సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా లక్కినేని నరేంద్ర బాబు, కోశాధికారిగా తమ బాల రాజు, కార్యదర్శిగా తుమ్మ రామారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు క్రీడల కార్యదర్శిగా తిర్నాటి సంజయ్, మహిళా ప్రతినిధిగా శృతి తనగాల అరుణ కుమారి, ఈసీ1 సభ్యుడిగా దార మాధవరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నల్లపు ఉదయ్ కుమార్ ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడిని మరియు కార్యవర్గ సభ్యులను స్థానిక న్యాయవాదులు ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. బార్ అసోసియేషన్ బలోపేతానికి, న్యాయవాదుల సంక్షేమానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన అన్నారు.